ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 042 గురువారం 20-08-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

పరకాల గడ్డ..
కొండా దంపతుల అడ్డ..

గాలిలో గెలిచిన రేవురికి దమ్ముంటే.. బై ఎలక్షన్లకు రావాలి..
సవాల్ చేసిన మంత్రి.. కొండ సురేఖ కూతురు సుస్మితా పటేల్



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

పరకాలలో కాబోయే ఎమ్మెల్యే నేనే... రాబోయే మరో 20 ఏళ్లు ఎమ్మెల్యేగా నేనే కొనసాగుతా అని మంత్రి కొండా సురేఖ కూతురు సుస్మిత పటేల్ తెలిపారు. గాలిలో గెలిచిన రేవూరి ప్రకాష్ రెడ్డిని పరకాల ఎన్నికల్లో ఓడించి తీరుతానని ఆమె హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని, పరకాల విషయంలో మే మొదటి నుంచి కోరుతున్నది ఒక్కటే.. పరకాల గడ్డ కొండ సురేఖ దంపతుల అడ్డా దాన్ని ఎవరు మార్చలేరంటూ ఆమె తెలిపారు. వరంగల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండా సుస్మిత పటేల్ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుంచి నిలబడి తానేనని గెలిచేది కూడా కానినని ఆమె తెలిపారు.

ఏఐసీసీ,టీపీసీసీ రాహుల్ గాంధీ సోనియా గాంధీ అంటే నాకు చాలా గౌరవం ఉంది... వారి గౌరవాన్ని కించపరిచే విధంగా రేవంత్ రెడ్డి వ్యవహ రిస్తున్నారు.రాష్ట్రానికి సీఎం రేవంత్ రెడ్డి నా.. లేక ఆయన సోదరుడా అని ప్రశ్నించారు.

రేవంత్ రెడ్డి ఆయన సోదరులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. నియంత పాలనతో బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తు న్నారు.రేవంత్ రెడ్డి ఆయన సోదరుని అక్రమాల చిట్టా నా దగ్గర కుప్పలు కుప్పలుగా ఉన్నాయి.ఒక్కొక్కటిగా విప్పి ఆయన బాగోతాన్ని బయట పెడతా...కొండా దంపతుల ఇలాకలో వచ్చి రాజకీయం చేయడం ఎంతవరకు కరెక్ట్ అని రేవంత్ రెడ్డిని, ఆమె ప్రశ్నిం చారు.డైపర్ వేసుకుని తిరుగు తున్న రేవురికి మళ్లీ గెలిపి స్తానంటే ఇక్కడ మేము ఊరుకుంటామా..రేవంత్ రెడ్డి తో పాటు, రేవూరి ప్రకాష్ రెడ్డికి సవాల్ విసురుతున్న...ఇప్పుడే రాజీనామా చేసి పరకాల లో బై ఎలక్షన్స్ పెట్టాలి...నేను రేవూరి ప్రకాష్ రెడ్డో తేల్చుకుంటాం, అని ఆమె తెలిపారు.రేవంత్ రెడ్డి రేవురి ప్రకాష్ రెడ్డి, వాళ్ళ తాత ముత్తాతలు వచ్చిన కొండ ఫ్యామిలీ టచ్ చేయలేరు అని ఆమె హెచ్చరించారు.

ప్రజల విశ్వాసం కోల్పోయిన మాజీ ఎమ్మెల్యేలు తప్పుడు ఆరోపణలు మానుకోవాలి..
పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



సాయి ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

బిఆర్ఎస్ నాయకులు సెంటిమెంట్ రాజకీయాలతో ప్రజలను తప్పుదోవ పట్టించ లేరు,ప్రజాధనంతో లబ్ధి పొందిన చరిత్ర బీఆర్ఎస్ నాయకులది, అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు.గత ప్రభుత్వంలో శంకుస్థాపన చేసి వదిలేసిన పనులను పూర్తి చేసి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు అందు బాటులోకి తీసుకురావడం నేరమా..? పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది.. కాంగ్రెస్ ప్రభుత్వంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు మేమే చేస్తాం అని ఆయన అన్నారు. హనుమ కొండలోని డిసిసి భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా మిత్రుల సమావేశంలో పాల్గొన్న పరకాల, వర్ధన్నపేట శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి , కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రజల విశ్వా సాన్ని కోల్పోయిన మాజీ ఎమ్మెల్యేలు చల్ల ధర్మారెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్ ఇప్పటికైనా తప్పుడు ఆరోప ణలు మానేసి వాస్తవాలను అంగీకరించాలని అన్నా రు. తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను కించపరిచేలా మాజీ ఎమ్మె ల్యేలు మాట్లాడుతున్నారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తీవ్రంగా విమర్శిం చారు.

బిఆర్ఎస్ పార్టీ అధికా రంలో ఉన్న పదేళ్ల కాలంలో ప్రజా ప్రయోజనాల కంటే సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చి పేదల ఇళ్లను కూల్చివేసిన చరిత్ర మాజీ ఎమ్మెల్యేదేనని అన్నారు. సీఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేసిన వ్యక్తి ప్రజలకు నీతులు చెప్పడం విడ్డూరంగాఉందన్నారు.కొకొండ గుట్టల ప్రాంతంలో చిన్న రైతుల నుంచి రూ. 2 లక్షలు, రూ. 3 లక్షలకు భూములు కొనుగోలు చేసి, ప్రజాధనంతో రోడ్లు వేయించి అదే భూములను రూ. 30 నుంచి రూ. 40 లక్షలకు విక్రయించిన చరిత్ర చల్ల ధర్మారెడ్డి దేనని ఆరోపిం చారు.పరకాల 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసత్యాలు చెప్పలేదని స్పష్టం చేశారు. మొత్తం దాదాపు రూ.35 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టుకు గత టిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ.6.19 కోట్లు మాత్రమే విడుదల చేసిందని, దాంతో దాదాపు 16 నెలల పాటు పనులు నిలిచి పోయాయని తెలిపారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మిగిలిన నిధులు విడుదల చేయించి పనులు పూర్తి చేసి ప్రారంభించామని చెప్పారు. గత ప్రభుత్వం శంకుస్థాపన చేసి వదిలేసిన పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం నేరమా అని ప్రశ్నించారు.పరకాల నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే శంకుస్థాపన చేసి ప్రారంభించిందని, ఇది ప్రజల పట్ల బాధ్యతతో పనిచేసే ప్రభుత్వానికి నిదర్శనమ న్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరకాల నియోజకవర్గంలో దాదాపు రూ.484 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు మంజూరు సాధించి అమలు చేస్తున్నా మని తెలిపారు. పరకాల పట్టణానికి శాశ్వత మంచినీటి సౌకర్యం కల్పించేందుకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించామని చెప్పారు. రాష్ట్రంలోనే తొలిసారిగా పరకాలలో మహిళా డైరీ ఏర్పాటుకు శంకుస్థాపన చేశామని గుర్తు చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్‌ను అధికారంలో ఉన్నప్పుడు నిర్లక్ష్యం చేసిన బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ఆయన పేరు చెప్పడం విడ్డూరమన్నారు. ఆయన స్వగ్రామమైన అక్కంపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు.కనీస రాజకీయ అవగాహన, ఇంకితజ్ఞానం లేకుండా బిఆర్ఎస్ నాయకులు ప్రతిరోజూ తప్పుడు ప్రచారం చేస్తూ సెంటిమెంట్ రాజకీయా లతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తు న్నారని, అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదని అన్నారు.

యువత చేతుల్లోనే భవిష్యత్ ఉద్యోగమే లక్ష్యం కావాలి : మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ





పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం,పోటీ పరీక్షల్లో విజయవంతంగా నిలబెట్టడం తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. ఆర్థిక పరిస్థితులు ప్రతిభకు అడ్డంకి కాకూడదని ప్రతి పేద విద్యార్థి ప్రభుత్వ ఉద్యోగం సాధించే స్థాయికి ఎదగాలని లక్ష్యంతో కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మందమర్రిలో ఏర్పాటు చేసిన కాకా ఫ్రీ కోచింగ్ సెంటర్‌ను మంత్రి వివేక్ ఎంపీ వంశీకృష్ణ లు ప్రారంభించారు. పేదరికం అడ్డంకి కాకూడదని ప్రతిభ ఆయుధం కావాలని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాల యువతకు ఖరీదైన కోచింగ్ భారం కాకూడదనే ఉద్దేశంతో ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే కల ఉన్న ప్రతి యువతికి ఈ కేంద్రం ఒక బలమైన వేదికగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు అందుబాటులో ఉన్న శిక్షణను పూర్తిస్థాయిలోవినియోగించుకుని పట్టుదలతో చదవాలని అవకాశం మీ ముందుకు వచ్చిందని ఇక విజయాన్ని మీ కష్టంతో సాధించాలని యువతకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

మందమర్రి నుంచి అత్యధిక సంఖ్యలో ఎస్ఐలు, కానిస్టేబుళ్లు ఎంపికై రాష్ట్రస్థాయిలో ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలోనూ ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నైపుణ్యాభివృద్ధి, ప్రత్యేక శిక్షణ, ఉద్యోగ అవకాశాల అనుసంధానం ద్వారా యువత భవిష్యత్తుకు బలమైన మార్గం చూపుతున్నామని మంత్రి అన్నారు.

కేసులు కాదు కెరీర్ కావాలని ఎంపీ వంశీకృష్ణ అన్నారు.తెలంగాణ సాధనలో నీళ్లు, నిధులు, నియామకాలు ప్రధాన ఆకాంక్షలని, యువతకు నియామకాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యతల్లో ఒకటని యువత భవిష్యత్తును దెబ్బతీసే రాజకీయ వ్యాఖ్యలకు దూరంగా ఉండి, వారి కెరీర్‌పై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. యువతకు కేసులు కావాలా ఉద్యోగాలు కావాలా మీ భవిష్యత్తును మీరే నిర్ణయించుకోవాలని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు. విదేశీ భాషలు నేర్చుకుని అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగాలు సాధించడం కూడా యువతకు మంచి అవకాశమేనని ఆయన అన్నారు.కేటీఆర్ ఒక్కరే అమెరికా వెళ్లాలా తెలంగాణ యువత విదేశాలకు వెళ్లి మంచి ఉద్యోగాలు సాధించకూడదా అని ఎంపీ ప్రశ్నించారు.మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవతో టామ్ కామ్ ద్వారా తెలంగాణ యువతకు విదేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలుతీసుకుంటున్నామని ఎంపీ తెలిపారు. ప్రభుత్వ శాఖలు, కాకా ఫౌండేషన్ అందిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుని తమ జీవితాలను మార్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు,కాకా ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు,యువత, పోటీ పరీక్షల అభ్యర్థులు, పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాలకు ఆధునాతన రోడ్లు

రాష్ట్ర అభివృద్ధికి రహదారులే ముఖ్యం.. రూ.150 కోట్లతో బైపాస్ నిర్మాణం
రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి...





ప్రత్యక్ష సాక్షి ,సుల్తానాబాద్

గ్రామీణ ప్రాంతాలకు ఆధునాతన రోడ్డు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావులతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రూ. 47 కోట్లతో సుల్తానాబాద్ నుంచి పెద్దాపూర్ వరకు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి రహదారులే ముఖ్యమని, రూ. 36 వేల కోట్లతో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వం 40 వేల కోట్లు అప్పు పెడితే వాటిని తీరుస్తూ రెండున్నర సంవత్సరాలలో రాష్ట్రం రోడ్లన్నీ బాగుపరుస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ నాయకత్వంలో మరో రెండు సార్లు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తామని మంత్రి కోమటిరెడ్డి కోరారు. 150 కోట్లతో పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.

రోల్ మోడల్ గా తెలంగాణ.. మెరుగైన రోడ్లు నిర్మిస్తున్నాం..

తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తూ.. దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఐటీడ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పెద్దపల్లికి బైపాస్ నిర్మించలేదని ఆరోపించారు. అలాగే సుల్తానాబాద్ కు సైతం అతి త్వరలోనే బైపాస్ ను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా రవాదారుల నిర్మాణాలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణలోని రోడ్లన్నీ రోల్ మోడల్గా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చే రెండున్నరేళ్లలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ విప్ విజయరమణారావు మాట్లాడుతూ మంత్రుల సహకారంతో ఏడాదిలోగా పెద్దపల్లి బైపాస్ రోడ్డు పూర్తి చేయిస్తానని, రానున్న రెండేళ్లలో 60 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదామును నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్లు బిరుదు రాధాకృష్ణ, నూగిళ్ల మల్లయ్య, వై స్ చైర్మన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా గ్రామ సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్ లు , మహిళా సంఘాలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కృత్రిమ ఎరువుల వాడకం తగ్గించాలి : ఏడిఈ అంజని మిశ్రా

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని


మంథని మండలం సూర్య పల్లి రైతు వేదికలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ నూనె గింజల సాగు, ప్రకృతి వ్యవసాయం కిచెన్ గార్డెనింగ్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ డి ఈ అంజనీ మిశ్రా, కె వి కె శాస్త్రవేత్త డాక్టర్ వినోద్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ మాట్లాడుతూ కృత్రిమ ఎరువుల వాడకం తగ్గించాలని ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి డాక్టర్ నవ్య మాట్లాడుతూ నూనె గింజల సాగు, కిచెన్ గార్డెన్ మీద



రైతులకి అవగాహన కల్పించారు. కె.వి.కె శాస్రవేత్త డాక్టర్ వినోద్ మాట్లాడుతూ కూరగాయల విస్తీర్ణం పెంచాలని మీద అలాగే పప్పు దినుసుల పెంపకం గురించి వివరించారు.

పిన్న వయసులోనే ప్రధానియైన రాజీవ్ గాంధీ

ఆగస్టు 20...దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సద్భావనా దినోత్సవం



40 ఏళ్ల వయసులో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ అప్పట్లో చిన్న వయస్కులైన నేతల్లో ఒకరు. అలాగే ఆయన తాత, నెహ్రూ కుటుంబంలో... జవహర్‌లాల్ తొలి ప్రధానిగా బాధ్యతలు చేపట్టేనాటికి వయసు 58 సంవత్సరాలు, ఆయన తల్లి ఇందిరా గాంధీ 1966లో మొదటిసారి ప్రధానమంత్రి అయినప్పుడు ఆమె రాజీవ్ గాంధీ కంటె 8 ఏళ్ళు (48) పెద్ద. రాజీవ్‌గాంధీ 1944లో ఆగస్ట్ 20న ముంబైలో జన్మించారు. భారతదేశం స్వాతంత్ర్యం సాధించే నాటికి ఆయన తాత నెహ్రూ ప్రధానమంత్రి అయ్యేనాటికి రాజీవ్ వయసు కేవలం 3 సంవత్సరాలు మాత్రమే. ఆయన తల్లిదండ్రులు ఇందిరా ఫిరోజ్ లక్నో నుంచి ఢిల్లీకి మకాం మార్చారు. 1984 అక్టోబర్ 31న తల్లి ఇందిరా గాంధీ దారుణ హత్యకు గురైన సమయంలో ప్రధాన మంత్రిగాను, కాంగ్రెస్ అధ్యక్షునిగానూ ఆయన బాధ్యతలు చేపట్టారు. రాజీవ్ డెహ్రూడూన్ లోని వెల్హామ్ ప్రైమరీ స్కూల్ కు కొన్నిరోజులు వెళ్లాడు. తర్వాత రెసిడెన్షియల్ డూన్ స్కూల్ కు మారిపోయాడు. అక్కడే ఆయన అనేకమందితో స్నేహపరిచయాలను పెంచు కున్నారు. అప్పుడే తమ్ముడు సంజయ్ గాంధీ కూడా ఆయనతో కలిశారు. పాఠశాల విద్య పూర్తయిన తర్వాత కేంబ్రిడ్జి ట్రినిటీ కళాశాలలో చేరారు. అయితే రాజీవ్ లండన్ లోని చాలా త్వరగా ఇంపీరియల్ కళాశాలకు మారిపోయారు. అక్కడే మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సు చేశారు.

రాజీవ్ కు రాజకీయాల పట్ల పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. ఫిలాసఫీ, రాజకీయాలు లేదా చరిత్ర గురించి పట్టించుకునే వారు కాదు. సైన్సు, ఇంజినీరింగ్ కు సంబంధించిన పుస్తకాలే ఎక్కువగా చదివే వారు. ఇంగ్లండ్ నుండి ఇండియాకు తిరిగి వచ్చాక ఢిల్లీ ఫ్లయింగ్ క్లబ్ ఎంట్రన్స్ పరీక్ష రాసి పాసై కమర్షియల్ పైలెట్ లైసెన్సు తీసుకుని, వెంటనే దేశీయ విమాన సంస్థ ఇండియన్ ఎయిర్ లైన్స్ లో పైలెట్ జీవితం ప్రారంభించారు. రాజీవ్ ఇంగ్లండ్ లోని కేంబ్రిడ్జ్ లో ఉన్న సమయం లోనే ఇంగ్లీష్ చదివే ఇటాలియన్ లేడీ సోనియాతో ఆయనకు పరిచయమై, ప్రేమగా మారి, 1968లో అక్కడే వివాహం చేసుకున్నారు. తర్వాత ఇద్దరు పిల్లలు రాహుల్, ప్రియాంకతో కలిసి వారు ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంట్లో నివాసం ఉండేవారు.

1980లో సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో మరణించడంతో, తన తల్లిని అనేక సవాళ్లు చుట్టుముట్టిన పరిస్థితుల్లో రాజీవ్ రాజకీయాల్లో చేరాల్సిందిగా ఒత్తిడి బాగా పెరిగి, బలవంతంగానే ఉత్తరప్రదేశ్ లోని అమెథీ స్థానానికి పోటీ చేసి, ఉప ఎన్నికల్లో రాజీవ్ గాంధీ ఘన విజయం సాధించారు. 1984లో అక్టోబర్ 31వ తేదీన ప్రధాన మంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ దారుణ హత్యకు గురి కావడంతో రాజీవ్ ప్రధానమంత్రిగా, కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించాల్సి వచ్చింది. తల్లి అంత్యక్రియలు పూర్తికాగానే ఆయన లోక్ సభ ఎన్నికలకు వెళ్ళి ఫలితాల్లో అత్యంత ఘన విజయం సాధించారు. అంతకుముందు ఏడు సార్లు జరిగిన ఎన్నికల్లో కంటే రాజీవ్ హయాంలో ఎక్కువ సీట్లను సాధించారు. 508 లోక్ సభ సీట్లకు గాను 401 సీట్లు గెలుచుకున్నారు. ఆలస్యంగా, అయిష్టంగా రాజకీయాల్లో ప్రవేశించి కూడా ఇంత పెద్ద మెజార్టీ సాధించడం విశేషం. రాజీవ్ ప్రధానిగా భావి భారత దేశం ఎలా ఉండాలి అనే యోచించారు. వ్యక్తి తన కులం, పుట్టుక, మతం, రంగు మొదలైన వాటితో సంబంధం లేకుండా అభివృద్ధిని అనుభవించాలని ఆయన కోరుకున్నారు. యువతకు ఓటు హక్కును కల్పించడంలో, రాజ్యాంగంలోని 73వ ఆర్టికల్ ద్వారా స్థానిక సంస్థలకు నేరుగా కేంద్ర నిధులు వచ్చే విధంగా కృషి చేశారు. ఎన్నో ప్రజాహిత, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. 1984, అక్టోబరు 31 న తల్లి దారుణ హత్యకు గురైన తర్వాత ప్రధానమంత్రి అయిన రాజీవ్ 1989, డిసెంబరు 2 న సాధారణ ఎన్నికలలో పరాజయము పొంది, రాజీనామా చేసే వరకు ప్రధాన మంత్రిగా పని చేశారు. రాజీవ్ ప్రధానిగా ఉన్న సమయంలో బోఫోర్స్ కుంభకోణం ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసింది. మరియు 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమికి దారితీసింది. 1991 మేలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నెలరోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనేకచోట్ల 250 సభల్లో మాట్లాడారు. ఆయన మే 20 మధ్యాహ్న సమయములో బయలుదేరి భువనేశ్వర్ మీదుగా, ఆంధ్ర ప్రదేశ్ లోని కొన్ని నియోజక వర్గాలలో పర్యటించారు. సాయంత్రం 6.30కి వైజాగ్ నుంచి బయలుదేరి చెన్నై చేరుకొని, సాయంత్రం 8.30ని, లకు స్థానిక కాంగ్రెస్ నాయకురాలు మరకతం చంద్రశేఖర్ తో కలసి గ్రాండ్ వెస్ట్రన్ ట్రంక్ రోడ్డు ఆలయ ప్రాంగణములో ఉన్న సభా ప్రాంగణానికి చేరుకున్నారు. కొద్దిసేపట్లోనే రాజీవ్ గాంధీ మానవ బాంబు పేలుళ్లతో హతమార్చ బడ్డారు. ఎల్‌టీటీఈకి చెందిన ఆత్మాహుతి దళం బాధ్యులు నళిని, శ్రీలంక జాతీయుడైన ఆమె భర్త మురుగన్ ఎల్‌టీటీఈ ఉగ్రవాదులతో కలిసి రాజీవ్ గాంధీ హత్యకు కుట్ర పన్నారు. మే 21న రాత్రి పది గంటల ప్రాంతంలో ఈ హత్య జరిగింది. ఈ దుర్ఘటనలో సుమారు 14 మంది హతులైనారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494

ఫోటోగ్రఫీతో చరిత్రను భద్రపరచవచ్చు

క్షణికమైన దృశ్యాలను శాశ్వతంగా భద్రపరిచే గొప్ప సాధనం

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ హానర్ పొందిన లుక్క గంగాధర్‌కు సన్మానం

కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్



(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

క్షణికమైన క్షణాలను కెమెరాలో బంధించి వాటిని రాబోయే తరాలకు అందించే గొప్ప సాధనం ఫోటోగ్రఫీ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఫోటో ఒక సంఘటనకు, ఒక సందర్భానికి, ఒక చారిత్రక ఘట్టానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఫోటోగ్రఫీ రంగం ప్రస్తుతం ఖర్చుతో కూడుకున్నదిగా మారినప్పటికీ ఎంతోమంది ఫోటోగ్రాఫర్లు దీనినే వృత్తిగా ఎంచుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో అంతర్జాతీయ స్థాయిలో హానర్ పొందిన ఫోటోగ్రాఫర్ లుక్క గంగాధర్‌ను బండి సంజయ్‌కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రఫీ ప్రాధాన్యాన్ని వివరించారు.

ప్రతి ఫొటో వెనుక ఓ కథ..

ఒక ఫొటో వెనుక అనేక జ్ఞాపకాలు, భావోద్వేగాలు, సంఘటనలు దాగి ఉంటాయని బండి సంజయ్ అన్నారు. కాలం గడిచిపోయిన తర్వాత కూడా ఆయా సంఘటనలను కళ్లముందు నిలిపే శక్తి ఫోటోగ్రఫీకి ఉందన్నారు. వ్యక్తుల జీవితాల్లోని ముఖ్యమైన సందర్భాల నుంచి సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, చారిత్రక పరిణామాల వరకు ఫొటోగ్రాఫర్లు తమ కెమెరాల్లో బంధిస్తున్నారని చెప్పారు.

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ ఫోటోగ్రఫీ రంగంలోనూ అనేక మార్పులు వచ్చాయని తెలిపారు. గతంలో ఫోటో తీసేందుకు అనేక పరిమితులు ఉండేవని, ప్రస్తుతం ఆధునిక కెమెరాలు, డిజిటల్ సాంకేతికత అందుబాటులోకి రావడంతో నాణ్యమైన చిత్రాలను తక్కువ సమయంలోనే అందించగలుగుతున్నారని పేర్కొన్నారు. అయితే సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా మంచి ఫొటో తీయడానికి ఫోటోగ్రాఫర్ నైపుణ్యం, పరిశీలన, సృజనాత్మకత ఎంతో ముఖ్యమన్నారు.

వృత్తిగా ఎంచుకుని జీవనం

ఫోటోగ్రఫీ రంగంలో అనేకమంది తమ ప్రతిభను చాటుకుంటూ వృత్తిగా కొనసాగుతున్నారని బండి సంజయ్ తెలిపారు. కెమెరాలు, ఇతర పరికరాల కొనుగోలు, వాటి నిర్వహణకు అధిక వ్యయం అవుతున్నప్పటికీ ఫోటోగ్రాఫర్లు తమ వృత్తిని కొనసాగిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారని ప్రశంసించారు. వివాహాలు, శుభకార్యాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, రాజకీయ సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు తదితర ప్రతి సందర్భంలోనూ ఫోటోగ్రాఫర్ల పాత్ర కీలకమన్నారు. ఫోటోగ్రాఫర్లు కేవలం కార్యక్రమాలను చిత్రీకరించడం మాత్రమే కాకుండా సమాజంలో జరుగుతున్న ముఖ్యమైన సంఘటనలను భవిష్యత్ తరాలకు అందించే బాధ్యతను కూడా నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఒక మంచి ఫొటో అనేక పేజీల సమాచారాన్ని ఒక్క క్షణంలో తెలియజేయగలదని అన్నారు.

లుక్క గంగాధర్‌కు అభినందనలు

అంతర్జాతీయ స్థాయిలో హానర్ పొందిన లుక్క గంగాధర్‌ను ఈ సందర్భంగా బండి సంజయ్‌కుమార్ అభినందించారు. కరీంనగర్‌కు చెందిన ఫోటోగ్రాఫర్ అంతర్జాతీయ గుర్తింపు పొందడం గర్వకారణమన్నారు. ఫోటోగ్రఫీలో ప్రతిభ కనబరుస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని అవార్డులు, గౌరవాలు అందుకోవాలని ఆకాంక్షించారు. యువ ఫోటోగ్రాఫర్లు కూడా తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుని ఈ రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.

ఫోటోగ్రాఫర్ల సేవలు అభినందనీయం

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ఫోటోగ్రఫీ రంగంలో ఎదురవుతున్న సమస్యలను సంఘటితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు.

పలువురు ప్రముఖుల హాజరు

కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు, ఫోటోగ్రాఫర్ సొల్లు అజయ్‌వర్మ, తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి, సలహాదారు కేదార్‌రెడ్డి, సాన అశోక్, రమేష్, ఫోకస్ శ్రీను, చరిత్‌కుమార్, శంకరాచారి తదితరులతో పాటు పలువురు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లుక్క గంగాధర్‌ను పలువురు అభినందించారు.

రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీలో శరత్ బాబుకు ద్వితీయ స్థానం..



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి ఫోటో గ్రఫీ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో నిర్వహించిన ఈ పోటీలను కల్చర్, వెడ్డింగ్, ఫ్రీ వెడ్డింగ్ అనే మూడు విభాగాలుగా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఫోటోగ్రాఫర్లు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కల్చర్ విభాగంలో వరంగల్ అర్బన్ జిల్లా శంభునిపేట గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ వనం శరత్ బాబు తన ప్రతిభతో ద్వితీయ బహుమతిని సాధించారు. బహుమతితో పాటు నగదు పురస్కారాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వనం శరత్ బాబును పలువురు ఫోటోగ్రాఫర్లు, స్నేహితులు అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ (దిలీప్), మాజీ మున్సిపల్ చైర్మన్ తకాళ్లపల్లి రాజేశ్వరరావు, స్థానిక ఎస్సై రవి, ఫోటోగ్రఫీ మాస్టర్లు అనిల్ కుమార్, శివకుమార్, పీవీఎస్ నాగరాజు, మండల అధ్యక్షులు ముస్తఫా, రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్థాయిలో నిర్వహించిన పోటీలో బహుమతి సాధించడం పట్ల వనం శరత్ బాబు హర్షం వ్యక్తం చేశారు. తనకు ప్రోత్సాహం అందించిన ఫోటోగ్రాఫర్లకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ పత్రికల ఫోటోగ్రాఫర్లకు ఆత్మీయ సత్కారం చేసిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి..

ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్



ఫోటోగ్రఫీ ఒక గొప్ప కళ మాత్రమే కాకుండా, తర తరాలుగా కొనసాగుతున్న ఒక ప్రత్యేకమైన వృత్తి అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావి లాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ దినపత్రికల ఫోటోగ్రాఫర్లకు ఏర్పాటు చేసినటువంటి ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు అన్నారు.

ఫోటోగ్రఫీ ద్వారా మధు రానుభూతులను, మరపు రాని జ్ఞాపకాలను జీవి తాంతం పదిలపరుచు కోవచ్చని, సమాజంలో ఎన్నో మంచి మార్పులకు ఫోటోగ్రఫీ దోహదపడు తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫోటోగ్రఫీకి ఎంతో గొప్ప చరిత్ర ఉందని, కాలాను గుణంగా ఫోటోగ్రఫీలో అనేక సాంకేతిక మార్పులు చోటుచేసుకున్నప్పటికీ, ఒక క్షణాన్ని శాశ్వత జ్ఞాపకంగా మలిచే దాని ప్రాధాన్యత మాత్రం ఎప్పటికీ తగ్గదని అన్నారు. ఒక మంచి ఛాయాచిత్రం ఒక సంఘటనను, ఒక భావోద్వేగాన్ని, భవిష్యత్ తరాలకు కళ్లకు కట్టినట్లు చూపించగలదని చెప్పారు.

ఆత్మీయ సత్కారం పొందిన వారిలో సుకూర్, శైలేందర్ రెడ్డి, కిరణ్, జనార్దన్, మోసిన్, శ్రీధర్, రంజిత్ మరియు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో నేడు" స్టూడెంట్ మార్చ్"

'ఫీజుల బకాయి – బిజెపి లడాయి' ప్రోగ్రాం..

హాజరుకానున్న బిజెపి స్టేట్ చీఫ్ రామచందర్రావు, కేంద్ర మంత్రి బండి సంజయ్, బీజేపీఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్



(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున చేపట్టనున్న "ఫీజుల బకాయి – బిజెపి లడాయి" "స్టూడెంట్ మార్చ్" ఏర్పాట్లను బీజేపీ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, బీజేవైఎం నేతలతో కలిసి పరిశీలించారు.గీతా భవన్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించనున్న భారీ ర్యాలీ మార్గం , కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి, బీజేవైఎం నేతలకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా బోయిన్పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు.విద్యార్థుల భవిష్యత్తు జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు.రాష్ట్రంలో పేరుకుపోయిన పెండింగ్ రియంబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. "ఫీజుల బకాయి – బిజెపి లడాయి" కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయని, అందులో భాగంగా కరీంనగర్‌లో తలపెట్టిన ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమానికి ప్రముఖులు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులురాంచందర్ రావు, కేంద్ర మంత్రివర్యులుబండి సంజయ్ కుమార్ , బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులుకుండే గణేష్ హాజరవుతారని తెలిపారు.

మహాముత్తారం మండలంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కి ఘన స్వాగతం..



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

అమెరికా పర్యటన అనంతరం తొలిసారిగా మహాముత్తారం మండలానికి విచ్చేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కి మహాముత్తారం మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బైక్ ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో ఆత్మీయంగా స్వాగతం పలికి, పూలదండలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.


అనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నినాదాలతో మహాముత్తారం మండలం సందడిగా మారింది. ఈ సందర్భంగా మహాముత్తారం మండలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తమ ప్రియతమ నాయకుడికి ఘనమైన ఆత్మీయ స్వాగతం పలికారు....

న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమం



(సంగారెడ్డి)

బుధవారం జిల్లా కోర్టు ఆవరణలోని జిల్లా బార్ అసోసియేషన్, సంగారెడ్డి కార్యాలయంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంజీవరెడ్డి గారి ఆధ్వర్యంలో, జు.జ. కమిటీ ద్వారా న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులతో పాటు ఇతర న్యాయవాదులకు హెల్త్ కార్డులను పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్ దీ. సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ధారిపల్లి అశోక్, ఉపాధ్యక్షురాలు మంజులా రెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీ్రా. సురేందర్, జు.జ. సభ్యులు జ. ఏరిల్ రెడ్డి, అంబదాసు, ఖ. అరుణ కుమారి, ఎరుబోతు సురేందర్, శ్రీనివాసు గౌడ్, నందు కుమార్, నర్సింలు, సందీప్ తదితరులతో పాటు సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.



ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఏ ఆహారాలను తినాలి..? వేటిని తినకూడదు..?

మనం రోజూ ఉదయం వివిధ రకాల బ్రేక్‌ఫాస్ట్‌లను తింటుంటాం. కొందరు ఇడ్లీలను తింటే, ఇంకొందరు దోశ, ఇంకా కొందరు పూరీ, చపాతీ, ఉప్మా వంటి అల్పాహారాలను తింటుంటారు. ఇక ఉదయం అన్నం తినే వారు కూడా చాలా మందే ఉన్నారు. అయితే పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం ఉదయం మనం తీసుకునే ఆహారంలో అన్ని రకాల పోషకాలు ఉండేలా చూసుకోవాలి. దీంతో మనకు ఆ రోజుకు కావల్సిన పోషకాలు ఉదయం ఆహారం నుంచి లభించడమే కాదు, శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. దీంతో రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది. నీరసం, అలసట రాకుండా ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. ఉత్తేజంగా పనిచేస్తారు. ఈ క్రమంలోనే ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో ఎలాంటి ఆహారాలను తీసుకోవాలి, వేటిని తీసుకోకూడదు.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

ఫైబర్, ప్రోటీన్లు ఉండేలా..: ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో సంక్లిష్టమైన కార్బోహైడ్రేట్లు ఉండే ఆహారాలను తింటే మంచిది. బ్రౌన్ బ్రెడ్, ఓట్స్, రాగులు, జొన్నలు వంటి చిరు ధాన్యాలతో చేసిన టిఫిన్లు, పోహా, పప్పు దినుసులతో తయారు చేసే ఇడ్లీ లేదా దోశ వంటివి, కినోవా వంటి ఆహారాలను తింటే మంచిది. ఇవి శరీరానికి శక్తిని, పోషణను అందిస్తాయి. శరీరం రోజంతా యాక్టివ్‌గా ఉండేలా చూస్తాయి. అలాగే ఉదయం అల్పాహారంలో ప్రోటీన్లు ఉండేలా కూడా చూసుకోవాలి. కోడిగుడ్లు, పనీర్, మొలకలు, పప్పు దినుసులు, పెరుగు, బాదం, పిస్తా, జీడిపప్పు, చియా సీడ్స్, అవిసె గింజలు, పల్లీలు వంటివి తింటే ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి కండరాలను నిర్మించడమే కాదు, శరీరానికి కావల్సిన శక్తిని అందిస్తాయి. రోజంతా చురుగ్గా ఉండేలా చేస్తాయి. నీరసం, అలసట రానివ్వవు.

ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ముఖ్యమే..: అవకాడో, నట్స్, సీడ్స్, నెయ్యి, ఆరోగ్యవంతమైన నూనెలను కూడా ఉదయం తీసుకుంటే మంచిది. అలాగే అరటి పండ్లు, యాపిల్స్, బెర్రీలు, బొప్పాయి, పుచ్చకాయ వంటి పండ్లను మీరు తినే టిఫిన్‌లో చేర్చుకుని తింటే మంచిది. దీంతో పోషకాలను అమితంగా పొందవచ్చు. అలాగే క్యాల్షియం లభించేందుకు గాను ఉదయం పాలను తీసుకోవచ్చు. జంతు సంబంధ పాలు అంటే అలర్జీ ఉన్నవారు సోయా పాలు, బాదం పాలను తాగవచ్చు. ఇక బ్రేక్ ఫాస్ట్‌లో తీసుకోకూడని ఆహారాలు కూడా ఉన్నాయి. అవేమిటో ఇప్పుడు చూద్దాం. చక్కెర అధికంగా ఉండే ఆహారాలు, పేస్ట్రీలు, బేకరీ ఐటమ్స్, తీపి అధికంగా ఉండే పాన్ కేక్స్, వాఫెల్స్ వంటివి తినకూడదు.

ఇవి వద్దు..: ఉదయం టీ, కాఫీ తాగేవారు చక్కెర లేకుండా తాగితే మంచిది. లేదా బ్లాక్ టీ, బ్లాక్ కాఫీ, లెమన్ టీ సేవించవచ్చు. వీటిల్లోనూ చక్కెర కలపకుండా తాగాలి. కావాలంటే కాస్త నిమ్మరసం, తేనె కలిపి తాగవచ్చు. అలాగే ప్రాసెస్ చేయబడిన పండ్ల రసాలు, స్టోర్‌లలో కొనుగోలు చేసిన స్మూతీలు, చక్కెర ఎక్కువగా ఉండే పెరుగుకు సంబంధించిన ఆహారాలు, నూనె పదార్థాలు, వేపుళ్లు, రాత్రి మిగిలిన కూరలు, కొవ్వు ఆహారాలు, అన్నం వంటి వాటిని ఉదయం ఎట్టి పరిస్థితిలోనూ తినకూడదు. ఇవన్నీ అనారోగ్యాలను కలగజేస్తాయి. వ్యాధులకు మూల కారణం అవుతాయి. కనుక ఉదయం మీరు తినే ఆహారం ఆరోగ్యవంతమైనదిగా, పోషకాలను, శక్తిని అందించేదిగా ఉండాలి. అప్పుడు మీరు యాక్టివ్‌గా ఉండడమే కాదు, ఎలాంటి రోగాలు రాకుండా సురక్షితంగా ఉంటారు. ఆయుర్దాయం కూడా పెరుగుతుంది.

పిల్లలతో ఇవి తాగించండి..




వేసవిలో పిల్లలను హైడ్రేటెడ్‌గా ఉంచడం చాలా ముఖ్యం. శీతల పానీయాలకు బదులుగా, ఇంట్లో తయారుచేసిన పండ్ల రసాలను ఇవ్వాలి. వేసవిలో పిల్లలకు ఇవ్వడానికి అనువైన 4 ప్రత్యేక రకాల జ్యూస్‌లు ఉన్నాయి.

నారింజ రసం : నారింజ రసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది పిల్లల రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. హైడ్రేటెడ్‌గా ఉంచడంలో కూడా దోహదపడుతుంది.

పుచ్చకాయ రసం : వేసవిలో పిల్లలకు పుచ్చకాయ రసం మంచి ఎంపిక. పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది పిల్లలను హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, పుచ్చకాయ రసంలో విటమిన్ సి, లైకోపీన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి పిల్లల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పుచ్చకాయ రసం పిల్లల కడుపును చల్లగా ఉంచుతుంది. పిల్లలు రోజంతా తాజాగా ఉంటారు.

బొప్పాయి రసం : బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయ పడుతుంది. దీనితో పాటు, బొప్పాయి రసంలో విటమిన్ సి, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి పిల్లల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బొప్పాయి రసం తయారు చేసి పిల్లలకు ఉదయం, సాయంత్రం ఇవ్వవచ్చు.

ద్రాక్షపండు రసం : పిల్లలకు ద్రాక్ష రసం అంటే చాలా ఇష్టం. పిల్లలకు కూల్ డ్రింక్‌కు బదులుగా ద్రాక్ష రసం ఇవ్వొచ్చు. ద్రాక్షలో పొటాషియం, విటమిన్ సి ఉన్నాయి. ఇవి పిల్లల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దీనితో పాటు ద్రాక్ష రసం హైడ్రేటెడ్‌గా ఉంచడంలో కూడా సహాయ పడుతుంది.



వాటర్ యాపిల్స్‌ను అంత తేలిగ్గా తీసుకోకండి..

వీటితో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..!

వాటర్ యాపిల్.. దీన్నే రోజ్ యాపిల్ లేదా వ్యాక్స్ యాపిల్ అని కూడా పిలుస్తారు. ఒకప్పుడు ఇవి కేవలం విదేశాల నుంచి మాత్రమే దిగుమతి అయ్యేవి. కానీ ఇప్పుడు మన దగ్గర కూడా ఈ పండ్లను పండిస్తున్నారు. వాటర్ యాపిల్ పేరుకు తగినట్లుగానే 90 శాతం మేర నీటిని కలిగి ఉంటుంది. ఇవి పండనప్పుడు ఆకుపచ్చగా, బాగా పండినవి పింక్ రంగులో ఉంటాయి. ఈ పండ్లు కాస్త చప్పగా ఉంటాయి. కానీ ఇవి అందించే ఆరోగ్య ప్రయోజనాలు అద్భుతమనే చెప్పాలి. వాటర్ యాపిల్స్‌ను తినడం వల్ల శరీరానికి నీరు లభించడమే కాదు, అనేక రకాల విటమిన్లు, మినరల్స్‌ను కూడా పొందవచ్చు. ఈ పండ్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వాటర్ యాపిల్స్‌ను తినడం వల్ల శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలోని వేడి తగ్గిపోతుంది.

జీర్ణ వ్యవస్థకు..: వాటర్ యాపిల్‌లో విటమిన్లు సి, ఎ, ఇ, బి1, బి2, బి3 సమృద్ధిగా ఉంటాయి. అలాగే పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్ కూడా అధికంగా లభిస్తాయి. వాటర్ యాపిల్స్‌లో ఉండే విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది తెల్ల రక్త కణాలు పెరిగేలా చేస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలను తగ్గిస్తుంది. వాటర్ యాపిల్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. ప్రీ బయోటిక్ ఆహారంగా ఈ పండ్లు పనిచేస్తాయి. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చూస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థలో ఆహారం కూడా సులభంగా కదులుతుంది. అలాగే మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది.

షుగర్ లెవల్స్ తగ్గేందుకు..: డయాబెటిస్ ఉన్నవారికి వాటర్ యాపిల్స్ ఎంతో మేలు చేస్తాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అంత త్వరగా పెరగవు. ఈ పండ్లలో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారు తరచూ వాటర్ యాపిల్స్‌ను తింటే ఫలితం ఉంటుంది. అలాగే వాటర్ యాపిల్స్‌లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కొవ్వు ఉండదు. సోడియం కూడా ఉండదు. ఫైబర్, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. బీపీని నియంత్రణలో ఉంచుతాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. హార్ట్ ఎటాక్‌లు రాకుండా నివారించవచ్చు. వాటర్ యాపిల్స్‌లో ఉండే నియాసిన్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించేందుకు పనిచేస్తుంది. అందువల్ల ఈ పండ్లను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

క్యాన్సర్ రాకుండా..: వాటర్ యాపిల్స్ లో అధికంగా ఉండే విటమిన్లు సి, ఎ, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. ఇవి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. వాటర్ యాపిల్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి చర్మానికి సూర్య కిరణాల వల్ల జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కాలుష్య కారకాలు, ఫ్రీ ర్యాడికల్స్ వల్ల చర్మానికి కలిగే హాని తగ్గుతుంది. వాటర్ యాపిల్స్‌ను తినడం వల్ల ప్రారంభ దశలో ఉండే క్యాన్సర్‌ను సులభంగా తగ్గించవచ్చని పరిశోధకులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇలా వాటర్ యాపిల్స్‌ను తరచూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.


లో బీపీ లోతుపాతులు

చాలామంది అధిక రక్తపోటు (హైపర్‌టెన్షన్)తో బాధపడుతుండటం తెలిసిన విషయమే. అయితే, కొంతమంది మాత్రం లో బీపీతో బాధపడుతుంటారు. దీన్ని వైద్య పరిభాషలో హైపోటెన్షన్ అంటారు. రక్త పీడనం స్థాయిలు సాధారణం కంటే తక్కువకు పడిపోయినప్పుడు ఈ స్థితి తలెత్తుతుంది. అంటే బీపీ 90/ 60 ఎంఎం హెచ్‌జీ కంటే తక్కువగా నమోదవుతుంది. లో బీపీ వివిధ కారణాల వల్ల తలెత్తు తుంది. డీహైడ్రేషన్, గుండె సమస్యలు, వాడుతున్న మందులు లాంటివి లో బీపీకి కొన్ని కారణాలు. కొన్ని లక్షణాలను గుర్తిస్తేలో బీపీని పసిగట్టవచ్చు.

అవేంటంటే తలతిప్పడం: లో బీపీకి చాలా సాధారణమైన సంకేతం తలతిప్పడం(కండ్లుతిరగడం) లేదాతల తేలిగ్గా ఉండటం.మరీ ముఖ్యం గా తొందరగా లేచే ప్రయత్నం చేసినప్పుడు ఇలా ఉంటుంది. రక్తపోటు స్థాయులు అకస్మాత్తుగా పడిపోవడంతో మెదడుకు రక్త ప్రసారం తగ్గిపోతుంది. దీంతో తల తిరిగినట్టుగా లేదా అస్థిరంగా అనిపిస్తుంది.

మసక మసగ్గా కనిపించడం: చూపు మసకగా, తెరలుగా కనిపించడం కూడా లో బీపీ సంకేతమే. రక్తపోటు అకస్మాత్తుగా పడిపోయినప్పుడు ఇలా జరుగుతుంది. మెదడులాగా కండ్లకు కూడా నిరంతరం రక్త సరఫరా జరుగుతూ ఉండాలి. అయితే, రక్తపోటు స్థాయులు పడిపో యినప్పుడు కండ్లు ఆక్సిజన్‌ను సరిపోయినంతగా స్వీకరించ లేవు. ఇది చూపునకు సంబంధించిన సమస్యలకు దారితీస్తుంది.

అలసట బలహీనత: లో బీపీ ఉన్నప్పుడు ఎడతెగని అలసట, కండరాల బలహీనత పీడిస్తాయి. రక్తపోటు స్థాయులు పడిపోవడంతో మన శరీరంలోని అవయవాలు, కండరాలు తగినంత ఆక్సిజన్‌ను, పోషకాల ను గ్రహించలేవు. దీంతో అలసటగా, నిస్త్రాణగా అనిపిస్తుంది.




చల్లటి పాలిపోయిన చర్మం: రక్తపోటు పడిపోయినప్పుడు మన శరీరం మెదడు, గుండె లాంటి కీలకమైన అవయవాలకు రక్తాన్ని పంపించడం మీద దృష్టి సారిస్తుంది. ఇది చర్మం, చేతులు, కాళ్ల పాలిపోవడానికి, చల్లబడటానికి దారితీస్తుంది. చర్మం కూడా చెమటగా, జిగటగా తయారవుతుంది. శరీరం ఉష్ణోగ్రతను క్రమబద్ధం చేసే ప్రయత్నం చేస్తుంది కాబట్టి, ఇలా జరుగుతుంది.

గుండె కొట్టుకోవడం క్రమం తప్పడం: రక్తపోటు స్థాయులు పడిపోయినప్పుడు రక్త ప్రసారం సరిగ్గా జరగడానికి గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. ఇది గుండె కొట్టుకోవడాన్ని క్రమరహితంగా లేదంటే బాగా వేగంగా మారుస్తుంది. ఇది ఒక్కోసారి తక్కువ, మరీ తక్కువ శ్వాస (షాలో బ్రీతింగ్)తో కూడా జరగవచ్చు. బీపీ అంటే మన శరీరంలో ధమనుల్లో రక్తం ప్రవహించే పీడనం. గుండె కొట్టుకున్నప్పుడు రక్తం ధమనుల్లో చేరుతుంది. వీటి ద్వారా శరీరం అంతటికీ ప్రసారమవుతుంది. అయితే, మన రక్తపోటు అన్నివేళలా ఒకేలా ఉండదు. వయసు, మందులు తదితర కారణాల వల్ల అది మారుతూ ఉంటుంది. ఇక పైన వివరించిన లో బీపీ లక్షణాలను గుర్తించిన వెంటనే వైద్యుణ్ని సంప్రదించి, తగిన చికిత్స తీసుకోవాలి.

ఎండలో పావుగంటైనా..

నమస్తే మేడం. వేసవిలో ఎండలు ఎక్కువగా ఉంటాయి కదా! ఇతర దేశాల్లాగే మనమూ ఈ సమయంలో శరీరానికి విటమిన్-డిని ఎక్కువగా అందించవచ్చా. అలా అయితే ఏ సమయంలో ఎండలో గడపాలి. దాన్ని శోషించుకునేందుకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుపగలరు. మనది సమశీతోష్ణ మండలం. చక్కగా సూర్యుడు ప్రతిరోజూ ఉదయించి ఎన్నో గంటలు ఉంటాడు. నిజానికి ఇలాంటి వాతావరణంలో విటమిన్-డి లోపం రాకూడదు. కానీ మనం కేవలం నీడ పట్టునే ఉండటం వల్ల ఈ సమస్య వస్తుంది. సహజంగా సూర్యకాంతి నేరుగా చర్మానికి తాకినప్పుడు శరీరంలో విటమిన్-డి ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఒక రోజులో కనీసం పావుగంట ఇలా శరీరం మీద ఎండ పడేలా చూసుకోవాలి. భారతదేశంలో ఉన్నవాళ్లకు ఏడాదంతా విటమిన్-డి వస్తుంది.





మంచు దేశాల్లోలాగా మనకు ఎండకాలంలో మాత్రమే ప్రత్యేకంగా ఇది అందుతుంది అన్నది ఏం ఉండదు. కాకపోతే వేసవిలో పగటి సమయం ఎక్కువగా ఉండటం వల్ల సాధారణం కన్నా ఎక్కువగా ఎండకు ఎక్స్‌పోజ్ అవుతాం. కాబట్టి ఈ సమయంలో విటమిన్ స్థాయులు పెరుగుతాయి. ఇక, వేసవిలో విటమిన్-డి కావాలనుకున్నప్పుడు ఉదయం ఆరున్నర ఏడు నుంచి తొమ్మిది గంటల మధ్య, సాయంకాలం అయిదు తర్వాత ఎండలో ఉండటం మంచిది. వేడి ఎక్కువ ఉన్న సమయంలో బయటికి వెళ్లకపోవడమే ఉత్తమం. లేకపోతే శరీరం డీ హైడ్రేషన్ బారినపడే ప్రమాదం ఉంటుంది. ఇక విటమిన్-డి శోషణలో చర్మపు రంగు అన్నది కూడా ముఖ్యమే. అంటే లేత రంగు చర్మ ఛాయ ఉన్నవాళ్లతో పోలిస్తే ముదురు రంగు చర్మం ఉన్నవాళ్లలో డి విటమిన్ శోషణకు ఎక్కువ సమయం పడుతుంది. అందుకే తెల్లవాళ్లతో పోలిస్తే మనలాంటి ఆసియా దేశాల వారు మరికాస్త ఎక్కువ సేపు ఎండలో గడపాలి. అలాగే విటమిన్-డి మన శరీరంలో సమృద్ధిగా తయారవ్వాలంటే పండ్లూ, ఆకుకూరలూ, మాంసకృత్తులూ కలగలిపిన సమతులాహారం తీసుకోవడం తప్పనిసరి.

మహాలక్ష్మికు ప్రత్యేక పూజలు చేసిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాంబాబు సంతోషిని దంపతులు..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మహాలక్ష్మి దేవాలయంలో మెట్‌పల్లిహొపట్టణ చైతన్య నగర్ లోని వాసవి గార్డెన్లో సామూహిక శ్రావణమాస వనభోజనాలను నిర్వహించడం జరిగింది..

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు సంతోషిని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించిహొహొఅమ్మవారికి మొక్కులు చెల్లించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎల్మీ రవిహొహొకోశాధికారి దొంతుల లక్మినారాయణ దేవాలయ అధ్యక్షులు చాడ సురేష్ కార్యదర్శి చిట్టిమిల్లి శ్రీనివాస్ చింత లవకుమార్ జొన్న శ్రీనివాస్ పడిగల ప్రవీణ్‌హొహొతదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..

గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన జవ్వాజి శ్రీనివాస్ ఇటీవల దుబాయిలో మరణించగా, అతనికి ఇద్దరు ఆడపిల్లలు మరియు ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. గతంలోనే అతని భార్య మరణించగా, అనాధలైన చిన్నారుల కోసం గ్రామానికి చెందిన సేవా భావం కలిగిన వ్యక్తులు అందరూ కలిసి 1,20,000 రూపాయలు బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఏలేటి చిన్నారెడ్డి యువకులు నేమూరి నరేష్ పాశం విపుల్ నాయకులు మార బుచ్చన్న జవాజి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 97 ను రద్దు చేయాలని పి డి ఎస్ ఎఫ్. డి ఎస్ ఎఫ్ ఐ . విద్యార్థి సంఘాల డిమాండ్



యాదవరావు ప్రత్యక్ష సాక్షి కోటగిరి

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో బుధవారం రోజున పాలిటెక్నీక్ విద్యార్థులతో పి డి యస్ ఎఫ్ .డి ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ మరియు రాస్తారోఖో నిర్వహించారు ఈ సందర్భంగా పి డి ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాల్ రాజ్ డి యస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జీవన్ రాథోడ్ లు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం యాంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ స్కిల్ యూనివర్సిటీ పేరుతో పాలిటెక్నీక్ డిప్లమా విద్యార్థులను శక్తి పాలసీ లో కలుపుతూ, ఐ టీ ఐ తో సమానంగా ఉంచలని జీవో 97 ను ముందుకు తీసుకువచ్చింది... ఇది పూర్తిగా విద్యార్థులను వెనక్కి నెట్టే పక్రియ అని పాలిటెక్నీక్, డిప్లమా విద్యార్థుల పై పూర్తిగా నిర్లక్ష్యానికి గురిచేయడమేనని కావున తక్షణమే ఈ జీవో నెంబర్ 97 ను రద్దు చేయాలి.

పాలిసెట్ లో నుండి డిప్లమా కోర్సును శక్తి పాలసీ కు మార్చాకూడదు మూడు ఏళ్ల డిప్లమా కోర్సుకు లేబర్ యాక్టివిటీ లోకి మార్చాకూడదని .డిప్లమా టెక్నీకల్ కోర్సు. ఐటిఐ లోకి చేర్చాకుండా చూడాలని,లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకూడదని ఈ ప్రభుత్వం యస్ బి టి ఈ టీ. ను బలోపేతం శక్తి పాలసీ ని వెనక్కి తీసుకోవాలని ఈ జీవో నెంబర్ 97 ను వెంటనే రద్దు చేయాలని. లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇంకా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వన్ని హెచ్చరిస్తున్నాం... ఈ కార్యక్రమంలో పి డి యస్ ఎఫ్ జిల్లా నాయకులు సాయి కుమార్, డివిజన్ నాయకులు ఉదయ్, డి యస్ ఎఫ్ ఐ నాయకులు జాదవ్ ప్రణయ్, ఈ ర్యాలీకి మద్దతుగా సామాజిక సేవ కార్యకర్త తోట శ్రీకాంత్ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది..

ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సభ్యునికి ఆర్థిక సహాయం చేసిన అసోసియేషన్ నాయకులు..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి



మందమర్రి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శాశ్వత సభ్యులు కీ.శే. గంట రవి కిరణ్ 11వ రోజు పెద్దకర్మ కార్యక్రమానికి,అసోసియేషన్ ప్రతినిధులు హాజరై, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అసోసియేషన్ తరఫున రూ.12,700/ రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆకుటుంబానికి అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,కష్టకాలంలో సభ్యుల కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం తమ బాధ్యత అని అసోసియేషన్ నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్ పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, గౌరవ సలహాదారు జాడి ముకుందం, ఉపాధ్యక్షులు ఆర్. సుజిత్, మాజీ ఉపాధ్యక్షులు కామెర గణేష్, విక్టరీ అశోక్, కామెర మహేందర్, కార్యనిర్వహణ కార్యదర్శి పగిడి రాజలింగు, సభ్యులు సంబోదు మనోజ్, ఐమాక్స్ ప్రసాద్, తదితరులు, ఉన్నారు.

సీఎం పిఎఫ్ ఖాతా నిల్వల అప్ డేషన్, లాభాల ప్రకటన ఎప్పుడు : సిఐటీయు



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటీయు కాసిపేట వన్ పిట్ సెక్రటరీ నాగవల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో కాసిపేట వన్ ఎ గనిపై కార్మికులను కలుసుకుని ఇటీవల సర్వేస్ కు వచ్చిన జనరల్ అసిస్టెంట్ల బేసిక్ల తగ్గుదలపై కోర్టు తీర్పు ఇచ్చిన వివరాలను కార్మికులకు తెలిపి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని సిఐటీయు డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి.రాజేందర్, బ్రాంచ్ అధ్యక్షులు యస్.వెంకటస్వామి లు అన్నారు. నూతనంగా గని ఏర్పడినందున గనిపై కావాల్సిన మౌలిక సదుపాయాలు యాజమాన్యం ఏర్పాటు చేయడంలో మరింత వేగవంతం చేయాలని కార్మికుల వేతనాల నుండి ప్రతినెల రికవరీ చేస్తున్న సీఎంపీఎఫ్ వివరాలను గత ఆర్థిక సంవత్సరం గడిచి ఐదు నెలలైనా ఇప్పటికీ జమ చేయకపోవడం సరికాదని వెంటనే అప్డేట్ చేయించి వడ్డీ రేటు కల్పించాలని డిమాండ్ చేశారు. సీఎం పిఎఫ్ వివరాల కొరకు ఆన్లైన్ పోర్టల్ ఏర్పాటు చేసిన కూడా ఫలితం లేకపోవడం సరైనది కాదని అందులో ఉన్న ఇబ్బందులను సరి చేసి కార్మికులందరికి అందుబాటులోకి తీసుకు రావాలన్నారు.

సీఎం పిఎఫ్ అధికారులతో ఏరియా సమావేశాలలో పాల్గొన్నప్పుడు గుర్తింపు సంఘాల నాయకులు ఎందుకు ప్రశ్నించడం లేదని సీఎం పిఎఫ్ వివరాల మాదిరిగానే గత ఆర్థిక సంవత్సరం లాభాలను యాజమాన్యం ఇప్పటికీ కార్మికులకు వెల్లడించక పోవడం సరికాదన్నారు. సంస్థ అభివృద్ధి కొరకు నిధులు గత రెండు సంవత్సరాలుగా నిధులు కేటాయించినా కూడా గతంలో లేని విధంగా ఈ మధ్య అన్ని గనులపై బూట్లు, బిట్లు, క్యాప్లుల్స్ వంటి పనిముట్ల ఇతర వంటి మెటీరియల్ కొరత ఈ మధ్య ఎందుకు ఏర్పడుతుందని, దీనివల్ల కార్మికులు అధిక శ్రమ పడటం వలన డ్యూటీలు సరిగ్గా చేయక పోవడం వలన నాగాలు పెరిగి బొగ్గు ఉత్పత్తి తగ్గుతున్నందున ఉన్నతాధికారులు మెటీరియల్ కొరత లేకుండా పర్చెస్ చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు యాజమాన్యం కొత్త కొత్త నిబంధనలు తీసుకువచ్చినా గెలిచిన సంఘం స్పందించకపోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు ఉపాధ్యక్షులు దెబ్బటి.శ్రీనివాస్ తో పాటు గని కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ లూయిస్ డాగేర్ దినోత్సవం

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి



మందమర్రి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో స్థానిక ఫోటో భవన్‌లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పసుల వెంకటస్వామి, తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు హాజరయ్యారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగేర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్ ఊళ్ళకుల నాగేశ్వరరావును (తిలక్ ఫోటో స్టూడియో బెల్లంపల్లి) ఘనంగా సన్మానించి, ఆత్మీయ జ్ఞాపికను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మనిరాజ్, ఉపాధ్యక్షులు నక్క పవన్,ఆర్. సుజిత్, తాళ్లపల్లి రమేష్, సహాయ కార్యదర్శి పసుల రవి, కార్యనిర్వహణ కార్యదర్శి జూపాక సది,ఇన్‌చార్జీలు పట్టి సతీష్ బాబు, పగిడి రాజలింగు,మాజీ ఉపాధ్యక్షులు కామెర గణేష్,విక్టరీ అశోక్, కామెర మహేందర్, శంభోదు మనోజ్, ఐమాక్స్ ప్రసాద్, మామిడాల మధు, కేశవేణి హరికృష్ణ, కందుకూరి ప్రసాద్, వంశీ (ఆర్.కె.పి), సిరిపురం మేడి స్వామి, వెంకటస్వామి, బండి వంశీ, కుడిపూడి రాము, చింతల మహేష్, ఇప్ప వెంకటేష్ తదితరులు, పాల్గొన్నారు.

మంత్రి కొండ సురేఖ జన్మదిన వేడుకలు..



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ నగరంలో గల 42వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దామర కొండ కరుణాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు42వ డివిజన్ నుండి మహంకాళి దేవాలయం ప్రాంగణం పోచమ్మ మైదాన్ సెంటర్ వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పోచం మైదాన్ సెంటర్లో మంత్రి పుట్టినరోజు వేడుకల్లో ఘనంగా నిర్వహించిన రాష్ట్రకాంగ్రెస్ పార్టీ నాయకులు. గోపాల నవీన్ రాజు ఆధ్వర్యంలో భారీ కేక్. కటింగ్ చేసి అనంతరం దుప్పట్ల పంపిణీ .హెల్మెట్ల పంపిణీ. మహా అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దామర కొండ కరుణాకర్ కెడల పద్మా జనార్ధన్ జినుక రమేష్. కంచ మల్లయ్య .ఎస్ డి బషీర్. పాలకుర్తి సుమన్. బండ్ల ప్రవీణ్. కందగట్ల హరిత. అడుప లలిత. కానుగంటిపద్మావతి. బక్కిస్వరూప.కల్పన. చిట్ల హేమలత మునుకుంట్లవిజయ విలాసాగరం సంధ్య. కర్ర కుమార్. మజ్జిగ తిరుమల్. కలకోట్ల రమేష్ .పాల రంజిత్ చంద్రమౌళి.తదితరులు పార్టీ నాయకులు. మహిళా కార్యకర్తలు డివిజన్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఆటబొమ్మల పంపిణీ..



(ప్రత్యక్ష సాక్షి, కోరుట్ల)

కోరుట్ల పట్టణ కల్లూర్ రోడ్డులో గల గడి ప్రీ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం విచ్చేసిన పాఠ్యపుస్తకాలు ఆట బొమ్మలను కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేష్, గడి ప్రీ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సునావత్ రాజు బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం గంగాధర్ లతో కలిసి కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఆట బొమ్మలను పంపిణీ చేశారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని ప్రభుత్వం అన్ని వసతులు కల్పించి ఉచిత యూనిఫాం, పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనం అందిస్తూ విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ , పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ దరఖాస్తులతోనే ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఆగాయా..?

బుగ్గారం లబ్ధిదారుల్లో భయాందోళన తొలగించాలి

అధికారిక ప్రకటన తక్షణమే జారీ చేయాలి : ఎంపిడివోకు ఆర్టీఐ కార్యకర్త చుక్క గంగారెడ్డి

(ప్రత్యక్ష సాక్షి, కోరుట్ల)



జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామంలో ఆర్టీఐ దరఖాస్తుల కారణంగా 40 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రావాల్సిన బిల్లులు నిలిచిపోయాయని కొన్ని పత్రికల్లో ప్రచురితమైన వార్తా కథనాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని సీనియర్ ఆర్టీఐ కార్యకర్త చుక్క గంగారెడ్డి బుధవారం బుగ్గారం ఎంపీడీఓ ఆ కార్యాలయంలో ఎంపివో బింగి సురేష్ కు వినతి చేశారు. ఆర్టీఐ దరఖాస్తుల వల్లే ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు ఆగిపోయాయనే ప్రచారం వాస్తవమా..? కాదా..? అనే విషయంపై అధికారికారులు తక్షణమే స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు. ముఖ్యంగా బిల్లుల కోసం ఎదురు చూసే లబ్ధిదారుల్లో భయాందోళన తొలగించేందుకు బహిరంగ ప్రకటన లిఖితపూర్వకంగా లబ్ధిదారులకు వివరించాలని విజ్ఞప్తి చేశారు.ఒకవేళ ఆర్టీఐ దరఖాస్తుకారణంగా బిల్లులు నిలిచిపోయినట్లయితే, అందుకు సంబంధించిన పూర్తి వివరాలు ప్రజలకు బహిర్గతం చేయాలన్నారు. ప్రచారాలు అసత్యమైనవిగా తేలితే..., వాటిని ఎవరు, ఏ ఉద్దేశంతో ప్రచారం చేశారో గుర్తించి, భవిష్యత్తులో పునరావృతం కాకుండా చట్ట చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు..

కొంతమంది వ్యక్తులు వారి స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం, వారిపై ఉన్న ఆరోపణలు, ఇతర అక్రమ కార్యకలాపాలను కప్పిపుచ్చుకునేలా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఉపయోగించుకుంటున్నారనే సమాచారం ఉందన్నారు. ఆర్టీఐ కార్యకర్తల వల్లే తమ బిల్లులు రావడం లేదంటూ లబ్ధిదారుల్లో అపోహలు కల్పించి, వారిని ఆర్టీఐ కార్యకర్తలు, ఉద్యోగులు, అధికారులపైకి వెళ్లే విధంగా రెచ్చగొడుతున్నారనే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవహారంపై విచారణ చేసి వాస్తవాలు ప్రజలకు స్పష్టం చేయాలని చుక్క గంగారెడ్డి కోరారు. అసత్య ప్రచారాలు జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్ట పరమైన చర్య తీసుకోవడం తో పాటు, ఇకపై తప్పుడు ప్రచారాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆయన బుగ్గారం ఎంపిడివో యం.సుమంత్ ను కోరారు. ఎంపివో బింగి సురేష్ వినతి పత్రాన్ని స్వీకరించారు.

కేదాసి సుదర్శన్ మృతి.. పలువురు శ్రద్ధాంజలి..

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట



వరంగల్ నగరంలోని కాకతీయ సేవా సమితి గౌరవ సభ్యుడు కేదాశి రాజేష్ తండ్రి సుదర్శన్ గుండెపోటుతో మరణించారు వారి మరణం పట్ల బిజెపి నాయకులు కొల్లూరు యోగానంద్ హనుమండ్ల రమేష్. కాంగ్రెస్ పార్టీ 42వ డివిజన్ ఇంచార్జ్ దామర కొండ కర్ణాకర్ కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహ రాములు బూర సంతోష్ పూల మల్లికార్జున్ మేకల వేణు మహమ్మద్ నవాబ్ ధారబోయిన శ్రీనివాస్ వనం రామకృష్ణ రాగి శ్రీనివాస్ అడుప రాజు దామరచెరువు సిమర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేర్ల అనిల్ కుమార్. పస్తం బిక్షపతి తాడెం కుమార్ అడ్డగట్ల జ్ఞానేశ్వర్ జక్కుల రాందేవ్ మాటేటి రమేష్ పెరుమాండ్ల రమేష్ సంఘాని జగన్మోహన్ నరసయ్య మండ కిషన్ గౌడ్ రాజు గోపాల్. ఆవునూరు నరసయ్య ఇటికాల అశోక్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు..

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com